ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 203 గురువారం 31-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## మణిపూర్‌లో మరో ఆరు నెలలు రాష్ట్రపతి పాలన

తీర్మానానికి లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ, జూలై 30:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఆగస్టు 13 తర్వాతి నుంచి మరో ఆరు నెలలు పొడిగించడానికి సంబంధించిన తీర్మానానికి బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ తీర్మానాన్ని లోక్‌సభలో చర్చకు ప్రవేశపెట్టారు. మణిపూర్‌లో ఫిబ్రవరి 13న రాష్ట్రపతి పాలన ను విధించగా.. ఏప్రిల్ 2న పార్లమెంట్ ఆమోదం తెలిపిందని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. రాష్ట్రపతిపాలనకు పార్లమెంట్ తెలిపిన ఆమోదం ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది. ఒకవేళ రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు పొడిగించాలంటే చట్టబద్ధమైన తీర్మానాన్ని పార్లమెంట్‌లోని ఉభయ సభలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాతి నుంచి ఒకే ఒక మరణం చోటు చేసుకుందని కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో శాంతి స్థాపనకు రాష్ట్రపతి పాలన ముఖ్యమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నియంత్రణలో ఉన్నాయని తెలిపారు.

# రాష్ట్రంలో మరో డిస్కం

## ఉత్తర, దక్షిణ డిస్కంలు వాణిజ్య కార్యకలాపాలకే..

**ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి**
**విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు సంస్కరణలు అమలు**
**అధిక వడ్డీల రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయ్**
**6 శాతం వడ్డీ ఉండేలా వాటిని రీస్ట్రక్చర్ చేయండి**
**ప్రభుత్వ విద్యాసంస్థల్లో, ఆఫీసుల్లో సౌర విద్యుత్తు**
**సచివాలయంలోనూ సోలార్ రూఫ్‌టాప్, ఫెన్సింగ్**
**ఇంధన శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూలై 30:** రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుకు గల ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని చెప్పారు. విద్యుత్తు పంపిణీ సంస్థలన్నీ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే సంస్థ వల్ల డిస్కమ్‌లకు ఆర్థిక లబ్ధి చేకూరే అవకాశాలు ఉంటాయా? అనే అంశాలపై చర్చించాలని సూచించారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)తో సంప్రదింపులు జరపాలన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంధన శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ, ఉత్తర డిస్కమ్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్‌తో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇళ్లకు 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి, విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తును అందించే కనెక్షన్లన్నీ కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ పరి?ధిలోకి తేవాలని సూచించారు. ఉత్తర, దక్షిణ డిస్కమ్‌లను వాణిజ్య కార్యకలాపాల కోసమే వినియోగించుకునే దిశగా ఆలోచన చేయాలని చెప్పారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం టీజీ ఎస్పీడీసీఎల్ (హైదరాబాద్), టీజీ ఎన్పీడీసీఎల్ (వరంగల్) ఉండగా.. కొత్తగా మరో డిస్కమ్ రానుంది. దీనివల్ల ప్రస్తుత డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో పరపతి పెరుగుతుందని సీఎం అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్తు సంస్థలపై ఇప్పుడున్న రుణ భారాన్ని తగ్గించాలని సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీతో తీసుకున్న రుణాల వల్ల డిస్కమ్‌లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను 6 శాతం వరకు వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు పెట్టాలని ఆదేశించారు. సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో కూడా సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలని చెప్పారు. సచివాలయంలో నీడ లేకపోవడంతో వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. విద్యుత్తు అవసరాలతో పాటు పార్కింగ్ ఇబ్బందులు తొలగేలా సచివాలయం చుట్టూ సోలార్ ఫెన్సింగ్, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకోసం యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అన్ని గిరిజన, ఆదివాసీ గూడేలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేయాలని చెప్పారు. రానున్న మూడేళ్లలో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు పథకాన్ని వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌరవిద్యుత్తు పంపుసెట్లు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌ను అధికారులు వివరించారు. 2020 ఫిబ్రవరి 20న 13168 మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా.. 2021 మార్చి 26న 13,688 మెగావాట్లు, 2022 మార్చి 29న 14,163 మెగావాట్లు, 2023 మార్చి 30న 15,497 మెగావాట్లు, 2024 మార్చి 8న 15623 మెగావాట్లు, 2025 మార్చి 20న అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ ఏర్పడిందని అధికారులు సీఎంకు నివేదించారు. వార్షిక విద్యుత్తు వినియోగం ఏటా 9.8 శాతం దాకా పెరుగుతోందని గుర్తుచేశారు. కొన్ని ప్రాంతాల్లో వినియోగ వృద్ధి 15 శాతం ఉండగా.. మరికొన్ని ప్రాంతాల్లో 30 శాతంగా ఉందన్నారు. డిమాండ్‌ను బట్టి విద్యుత్తు వినియోగ ప్రాంతాలను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు.

## బీజేపీ నేతలది అవివేకం!

రామచందర్‌రావు వ్యాఖ్యలు అర్థరహితం: తుమ్మల



హైదరాబాద్, జూలై 30: ప్రస్తుత ఖరీఫ్ ఎరువుల గురించి తెలంగాణ ప్రభుత్వం అడుగుతుంటే.. బీజేపీ నేతలు గత యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. 2024-25 యాసంగి మిగులు యూరియా 1.92 లక్షల మెట్రిక్ టన్నులు సర్కారు వద్ద ఉన్నందువల్లే.. ఈ ఖరీఫ్‌లో కేంద్రం కేటాయింపుల ప్రకారం ఇవ్వకపోయినా సర్దుబాటు చేశామని చెప్పారు. ఎరువుల లెక్కలపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు చేసే అర్థరహిత వ్యాఖ్యలను ఏమాత్రం సహించేది లేదన్నారు. 'మీకు లెక్కలు తెలియకుంటే.. తెలుసుకొని మాట్లాడాలి. కానీ.. ఎవరో రాసిచ్చింది కాదు. మీ అధ్యక్ష పదవిపై మీ పార్టీ నేతలకు చాలా మందికి కోరిక.. అందుకే మీతో ఇలాంటి మాటలు మాట్లాడించి.. రాజీనామా చేయించాలని చూస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. 'ఈ ఖరీఫ్ సీజన్ కోసం కేంద్రాన్ని 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అడిగితే.. రాష్ట్రం వద్ద గత యాసంగి మిగులు 1.92 మెట్రిక్ లక్షల టన్నులు ఉండటంతో 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించింది. ఇందులో ఇప్పటివరకు 4.36 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేసింది. జూలై వరకు 2.24 లక్షల టన్నుల లోటు ఏర్పడింది. ఇక ఖరీఫ్ మొత్తానికి 5.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉంది.

# రాహుల్.. చైనా గురువు

**అవి చాలక చైనా రాయబారితో ట్యూషన్లు**
**విదేశాంగ మంత్రి జైశంకర్ ఎద్దేవా**



**న్యూఢిల్లీ, జూలై 30:** విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌ను చైనా గురువులుగా అభివర్ణించారు. దౌత్యవేత్తగా పనిచేసిన తనకు చైనా గురించి పెద్దగా తెలీదని.. రాహుల్, ఆయన కుటుంబ సభ్యులు మాత్రం బీజింగ్ ఒలింపిక్స్‌కు వెళ్లి చైనా గురించి తెలుసుకున్నారని.. ఇక్కడి చైనా రాయబారి నుంచి ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పించుకున్నారని ఎద్దేవాచేశారు. తాను ఇటీవల ఆ దేశాన్ని సందర్శించినప్పుడు సదరు చైనా గురువుల్లా రహస్య భేటీలు జరుపడం గానీ, రహస్య ఒప్పందాలు కుదుర్చుకోవడం గానీ చేయలేదన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం రాజ్యసభలో చర్చ సందర్భంగా.. ప్రథమ ప్రధాని నెహ్రూ, గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై జైశంకర్ విరుచుకుపడ్డారు. ఏ దేశమైనా తనకు మేలు జరిగేలా, తన రాష్ట్రాలకు ఎక్కువ నీరు అందేలా ఒప్పందాలు చేసుకుంటుందని.. కానీ నెహ్రూ కుదుర్చుకున్న సింధూ జలాల ఒప్పందంతో నీళ్లపై మనకు హక్కే లేకుండా చేశారని.. పాకిస్థాన్‌లోని పంజాబ్‌కు 80% నీరివ్వడమే గాక ఆర్థిక సాయం కూడా అందించారని ధ్వజమెత్తారు. పాకిస్థాన్-చైనా బంధం గురించి రాహుల్ మాట్లాడుతున్నారని.. ఇది రాత్రికి రాత్రి ఏర్పడిన బంధం కాదని.. 1960ల నుంచే ఆ దేశాల నడుమ పరస్పర సహకారం ప్రారంభమైందన్నారు. తాను 41 ఏళ్లు దౌత్యవేత్తగా ఉన్నానని.. దీర్ఘకాలం చైనాలో రాయబారిగా కూడా పనిచేశానని.. అయినా తానేమీ చేయడం లేదని కొందరు అంటున్నారని ఆక్షేపించారు. 'ఇప్పుడు కొందరు చైనా గురువులు ఉన్నారు. వారికి ఆ దేశమంటే వల్లమాలిన అభిమానం. వారిలో ఒకరు (జైరాం రమేశ్) ఈ సభలో నా ముందే కూర్చుని ఉన్నారు. ఏకంగా 'చిండియా' అనే పదాన్నే కనిపెట్టారు.

## భద్రాచలం ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు : పాయం



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జులై 30: చర్ల మండలం బుధవారం నాడు సుందరయ్య కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇర్ప ప్రకాష్ దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసి చైర్మన్ పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ. మాజీ ఎంపీ సీతారాం నాయక్ ప్రైమరీ విద్యాభ్యాసం 1970 సంవత్సరం, ముందు, స్కూల్ రికార్డులో ఏ కులము హోదాలో చదువును అభ్యసన చేశారో బహిర్గతం పర్చాలి అని,పాయం డిమాండ్ చేశారు. 1976 సంవత్సరం తర్వాత ఓన్లీ డి ఏంటి హోదాలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్య అవకాశం కల్పించింది నిజం కాదా?1976 సంవత్సరం నుండి ఎస్టీ, 6 శాతం మరియు ఏజెన్సీ ప్రాంత 2000 సంవత్సరం నుండి 100% రిజర్వేషన్ మెజార్టీ వర్గంగా విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల అవకాశాలు లబ్ధి పొందింది నిజం కాదా? భద్రాచలం ఎమ్మెల్యే ఆదివాసి ముద్దుబిడ్డ డాక్టర్ తెల్ల వెంకటరావు పై కక్షపూరితంగా ఆరోపణలు చేయటం, ఆదివాసి సమాజం సహించదని అన్నారు, రిజర్వేషన్ల హక్కులపై బహిరంగ చర్చకు సిద్ధమా. ముఖ్యంగా భారత రాజ్యాంగం ఐదో షెడ్యూలు 1950 తెలంగాణ రాష్ట్రంలో 9 ఆదివాసి తెగల కు దక్కవలసిన విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో ఆదివాసి సమాజం వెనుకబడి ఉన్నదని. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ఫలాలు నిజమైన అర్హులకు అందించడంలో కోసం విఫ్లమయ్యారని,బరాబర్ గా ఆదివాసి హక్కుల కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్ పాలెం. నాగరాజు ఇర్ప. అరుణ్ కుమార్ పర్శిక. రాజు కారం. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల డిఎన్ఎ ఒకటే

**ఉత్తర తెలంగాణకే కాదు బీజేపీ దక్షిణ తెలంగాణలోనూ హవా..**
**మానుకోట ఎప్పటికి బీజేపీ అడ్డా..**
**బీసీ లకు 42 శాతం ఓకే**
**10 శాతం మైనారిటీ రిజర్వేషన్ ను వ్యతిరేకస్తున్నాం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు**



తొలి సమయం మహబూబాబాద్
హైదరాబాద్ జులై 30:
బిజెపి కేవలం ఉత్తర తెలంగాణకే పరిమితం కాదు దక్షిణ తెలంగాణలో కూడా బిజెపికి హవా కొనసాగుతోంది అని, అదే విదంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ ల డిఎన్ ఎ లు ఒకటేనని,ప్రజలు వాటిని నమ్మడం లేదని బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు, జిల్లా కేంద్రంలోని విఆర్ఎన్ గార్డెన్ లో బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది, జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ... జిల్లా బీజేపీ విస్తృతస్థాయి సమావేశానికి వచ్చేముందు ఓ వ్యక్తి నాకు ఫోన్ చేసి మానుకోటలో బిజెపిలో ఏముందన్నా మీరు రావడానికి అని ఆశ్చర్య వ్యక్తం చేశాడు.. కానీ అందుకు భిన్నంగా ఈ సమావేశానికి కార్యకర్తలు అశేషంగా హాజరు అయ్యారని, మానుకోటలో సభ సక్సెస్ అయిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు 42% రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నంలో వాస్తవం ఎంతో గమనించాలని అన్నారు, అదేవిధంగా 10% మైనార్టీకి రిజర్వేషన్ ఇయ్యడాన్ని బిజెపి ఖండిస్తోందని అన్నారు, మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం ఒప్పుకోదని అన్నారు, ఖమ్మం నుండి మానుకోట వరకు కార్యకర్తలు ఉత్సాహంగా పార్టీలో చేరుతున్నారని, రానున్న రోజుల్లో బిజెపి ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ ఉనికిని చాటుకుంటు ఒదని అన్నారు. రాహుల్ గాంధీ సర్జికల్ స్ట్రైక్ పై అనుమానాను వ్యక్తం చేయడం అంటే భారత్ మాతను అవమానించడమే అని అన్నారు, పాకిస్తాన్ పై యుద్ధంలో భరత్ సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టింది అన్నారు కాంగ్రెస్ ప్రకటించిన రైతుబంధుపై స్పష్టత లేదు, జాబ్ క్యాలెండర్ లేదు నిరుద్యోగ భృతి లేదు, టీచర్లకు పిఆర్సి ఊసే లేదు అని ఎద్దేవా చేశారు.. రాష్ట్రంలో కులాలను సీఎం రేవంత్ రెడ్డే పుట్టించినట్లు కులాలను ఆయనే కాపాడుతున్న భ్రమల్లో ఉన్నాడని అన్నారు. బిజెపి కార్యకర్తలు నాయకులు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లాలని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మార్తినేని ధర్మారావు, అజ్మీర సీతారాం నాయక్, గుజ్జుల ప్రేమిందర్ రెడ్డి మాట్లాడుతూ... మానుకోట అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఈ ప్రాంత అభివృద్ధి జరుగ కుండా చేసింది కాంగ్రెస్ అన్నారు, బిజెపిని గెలిపించిన వెంటనే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కట్టిస్తాం అన్నారు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి అడుగులు పడ్డాయి అని అన్నారు మహబూబాబాద్ ను మానుకోట గా పేరు మారుస్తామని శబదం చేశారు. నిజాం పాలన లో ఈ ప్రాంత జనాన్ని సజీవ దహనం చేశారు అన్నారు. ఆ మృత వీరులకు నివాళ్లు అర్పిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యులు రాజ వర్ధన్ రెడ్డి, యాప సీతయ్య, గరికపాటి మోహన్రావు. మాజీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఎడ్ల అశోక్ రెడ్డి, కొమురయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఒకటి మహేష్ చీకటి మహేష్ లు పాల్గొన్నారు

**బిఆర్ఎస్ నుండి బీజేపీ లో చేరికలు...**
బిఆర్ఎస్ పార్టీనుండి జిల్లా లోని డోర్నకల్, నెల్లికుదురు, సీరోలు మానుకోట నుండి సుమారు 100మంది కార్యకర్తలు బీజేపీ లో చేరారు ఎస్బిఐ రిటైర్డ్ ఉద్యోగి శంకర్ నాయక్ దంపతులు మానుకోట బి డోర్నకల్ నుండి నరేష్ నాయక్ నాయక్ దంపతులు, బానోత్సాగర్, మానుకోట నుండి ఆర్ఎస్ నాయకులు బోనగిరి గంగాధర్, సిరోల్ మండలం నుండి వీరభద్రం గుండెబోయిన ఆంగోతులచ్చు మరియు అనేక మంది మహిళా కార్యకర్తలు చేరారు






# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

**హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి - దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే**

**ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల - ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది**



**తొలి సమయం వనపర్తి జులై 29**

ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు ఈ సందర్భంగా శాసన సభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారువనపర్తి నియోజకవర్గం ఏదుల మండలం చీర్కపల్లి గాంధీనగర్ కాలనీలో దేవరీ రేణుక భర్త ఎల్ల స్వామి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి హాజర య్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారువనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారుగోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, బాలస్వామి, చీర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాములు, వెంకటస్వామి, రవి, కాశీం, రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తాటిపాముల గ్రామంలో స్కూల్ పరిశుభ్రత

**తొలి సమయం శ్రీరంగాపూర్ జూలై 30**

శ్రీరంగాపురం మండలంలో ని తాటిపాముల గ్రామంలో మండల పరిషత్ స్కూలు తాటిపాముల గ్రామంలో స్కూలు పరిశుభ్రత ఎంతో అవసరం గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం నుండి మధ్యాహ్నం వరకు దాదాపు రెండు ట్రాక్టర్లు పొడి చెత్త రాళ్లు కట్టెలు స్కూల్లో చాలా రకరకాలుగా చెప్తారాళ్లు ఉండేటివి అవన్నీటిని కూడా దాదాపు గ్రామపంచాయతీ రెండు ట్రాక్టర్లు చెత్త కావడం జరిగింది స్కూలంతో ఇప్పుడు చాలా పరిశు భ్రతంగా కనపడుతుంది గ్రామంలో దేవాలయం భగవంతుడు ఉంటే మన గ్రామ స్కూల్లో పిల్లలు ఉంటారు మా పిల్లలు కూడా దేవుని లాంటి వాళ్లే అందుకే ఆ యొక్క స్కూల్ ను కూడా పరిశు భ్రతగా ఉంచుకున్నాలి అందుకే ఆ స్కూల్లో శ్రమదానంగా చేసే నిర్వహించడం జరిగింది స్కూల్ పరిశుభ్రత పూర్తయిన తర్వాత గ్రామపంచాయతీ సిబ్బంది మద్దిలేటి, కురుమన్న, గోవిందమ్మ,మన్నెమ్మ, కురుమన్న, గ్రామ పెద్దలు సమక్షంలో వారికి సన్మానం చేయడం జరిగింది సన్మానములు బర్కి చంద్రయ్య తెలుగు చంద్రయ్య రంజిత్ కుమార్ దుబ్బ కృష్ణయ్య గౌరీపాడు నాగయ్య మామ కొడుకు ఆదినారాయణ పరికి నాగేంద్రం స్కూలు



సారోళ్ళు అనేక మంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఎక్స్ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు తాటిపాముల గ్రామం శ్రీరంగాపూర్ మండలం

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు హైస్కూల్ స్థలంలో

# నిర్మించిన షాపుల కిరాయిని హైస్కూలకి ఇవ్వాలి

**నాటి మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : పి డి ఎస్ యు.**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 30.**

ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని పాఠశాలకి ఇవ్వాలని, అదేవిధంగా షాపుల నిర్మాణ ప్రారంభంలో ఇల్లందు మున్సిపల్ అధికారులు మరియు నాటి చైర్మన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ మేనేజర్ కు మరియు ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఇ.ఓ) లకు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున గల ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏ శాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఇ విషయమై పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటి మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆ స్థలంలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే కిరాయిని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ షాపులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అణా పైసా పాఠశాల అభివృద్ధికి కేటాయించలేదు. కొన్ని షాపులు నిరుపయోగంగానే ఉన్నాయి. కావున తక్షణం మూడు సంవత్సరాల కిరాయితోపాటు ఇకనుంచి ఆ షాపుల కిరాయిలను పాఠశాలకే ఇవ్వాలని తెలియజేస్తున్నట్లు, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నట్లు లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్, సంతోష్. యు.సాయి.పి.శ్రీసంజయ్.బి.చరణ్ బి.ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో కెనాల్ క్లినింగ్ పనులకు శ్రీకారం

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు వేసిన**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం పెద్ద వంగర జులై 30**

పెద్దవంగర మండలంలోని వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వంత ఖర్చులతో కెనాల్ క్లినింగ్ పనులకు ప్రారంభం తెలిపారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ రోజు ప్రత్యేకంగా వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకుని కెనాల్ క్లినింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగు నీరు దిగలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను శుభ్రపరచే పనులను చేపట్టారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల సమస్యలే నా సమస్యలు. ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను. కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టాను, అని పేర్కొన్నారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి నాయకత్వానికి అద్దంపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున



ప్రజలకు సేవ చేయడం మా నైతిక బాధ్యత, అని అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రజప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానికులు ఈ పరిణామాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..

# భవిత కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తొలి సమయం వనపర్తి జులై 29**

వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.8 లక్షల వ్యయం తో చేపట్టనున్న భవిత కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారూ.బి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించిన విద్యార్థులకు వారికి అనుగుణంగా విద్యా బోధన అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని బుద్ధి వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఇక్కడ అందించే అధునాతన విద్యను సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే సూచించారుఅనంతరం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారు చేయడానికి నూతన వంటగది నిర్మాణానికి భూమి పూజ చేశారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ, రఘు ప్రసాద్, గ్రామ నాయకులు శ్రీశైలం, చందు విద్యాశాఖ అధికారులు మహానంది ఎంఈఓ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మడిపెల్లిలో చెరువు మరమ్మతుల ప్రారంభం

**రైతుల కోసం స్వంత ఖర్చుతో ముందడుగు వేసిన ఎమ్మెల్యే**

**యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్**

**తొలి సమయం తొర్రూరు జూలై 30**



తొర్రురు మండలంలోని మడిపెల్లి గ్రామంలో చెరువు గండ్లు పడిన కారణంగా సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యకు పరిష్కారంగా, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వంత ఖర్చులతో చెరువు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు..గ్రామంలోని "ఉప్పరివాని కుంట" చెరువుకు రెండు ప్రదేశాల్లో గండ్లు పడటంతో చెరువులో నిల్వ ఉన్న నీరు వృథా అయిపోతోంది. దీంతో పంటలు నష్టపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఎమ్మెల్యే ని కలిసి కోరారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మడిపెల్లి గ్రామానికి స్వయంగా వచ్చి పరిస్థితిని పరిశీలించారు..ఈరోజు చెరువును సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, చెరువు మరమ్మతులకు కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.రైతుల బాధలు నాకు బాగా తెలుసు. ప్రభుత్వం సహాయం ఆలస్యం అయితే, నా స్వంత ఖర్చుతో అయినా ఈ చెరువును మరమ్మతు చేయిస్తాను. ఇది ప్రజా నాయకురాలిగా నా బాధ్యత" అని పేర్కొన్నారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఇది ప్రజల పట్ల ఒక నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో చూపిస్తున్న ఉదాహరణ. రైతులు నమ్మే నాయకురాలు యశస్విని రెడ్డి . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుంది" అని అన్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ బ్లాక్ మండల నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి వ్యతిరేకిస్తాం

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు.**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 30.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందులో నిర్వహించిన మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి జిల్లా స్థానిక నాయకులతో కలిసి పాల్గొని మాట్లాడారు... భారత సైనికులు ఉగ్రవాదుల పోరాడుతుంటే ఆపరేషన్ సిందూర్ ను వ్యతిరేకిస్తూ పాకిస్తాన్ కి మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మాట్లాడుతున్నారన్నారు. వీరికి బిఆర్ఎస్ నాయకులు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ తో దోస్తాన్ చేస్తున్నారన్నారు.. ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు సమస్యపై తమ పార్టీ ఎమ్మెల్యేలు అధ్యయనం చేస్తున్నారని దీనిపై అసెంబ్లీలో చర్చించనున్నట్టు తెలిపారు. ఇల్లందు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ, జాతీయ రహదారి 930పి భూసేకరణ సమస్య ఉందని, పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ఆగస్టు03న ఛలో హైదరాబాద్

### ఆర్యవైశ్య రాజకీయ రణబేరీ మహాసభ - జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు



**తొలి సమయం తొర్రూరు జూలై 30**

మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో మద్దిరాల మండల క్రాస్ రోడ్డు రైస్ మిల్లు దగ్గర ఏర్పాటు చేసిన రాజకీయ రణభేరి సన్నాహక సమావేశాన్నీ ఏర్పాటు చేసినారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా,కార్యదర్శి నూనె నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,బ్రహ్మదేవర బిక్షం బ్రహ్మదేవర శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శులు మహంకాళి.సోమయ్య,మహంకాళి సూర్యనారాయణ ,తోట సురేష్ పోలిశెట్టి లింగమూర్తి లు పాల్గొన్న కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తన సందేశం లో రనబేరి కార్యక్రమం వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యం లో హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్ లో జరుగు కార్యక్రమానికి మద్దిరాల మండలం ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని అన్నారు.స్థానిక సంస్థ ల ఎన్నికల లో ఆవకాశం ఉన్న చోట పోటీ చేసి గెలుపొంది ఆర్య వైశ్య సంఘం చత్తా చాటాలని అన్నారు.ప్రభుత్వ పరం గా మనకు రావలిసిన వాటాను,మనం, సాధించుకునేందుకు పోరాటం చేయాలని అన్నారు.కార్యక్రమం.లో ఉపాధ్యక్షులు శ్రీరామ్ కుమార్ ,కోశాధికారి.వంగపల్లి వెంకన్న,వంగపల్లి ఉప్పలయ్య,నోముల పాపారావు నోముల మహేష్ ,మహంకాళి రమేష్ పోలిశెట్టి శంకర్ తల్లాడ శ్రీనివాస్,దారం మోహన్ ,మహంకాళి .వీరేశం,మహంకాళి అజయ్ కుమార్ చల్లా శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ, రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 30.**

ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం పర్యేటనలో భాగంగా కిష్టారం గ్రామ పరిధిలో గల క్రిష్ణ తారా పంక్షన్ హల్ నందు మండల పరిధిలో గల లబ్ధిధారులకు కళ్యాణ లక్ష్మీ,సిఎంఆర్ఎఫ్,రేషన్ కార్డుల పంపిణికి ముఖ్య అతిధి గా హజరై పంపిణి చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .

# ఆదివాసి నాయకపోడులను ప్రత్యేక తెగగా గుర్తించాలి

### ఆదివాసీ నాయకపోడ్ - పరిష్కారాల కోసం కృషి చేస్తున్న సీతక్క కు ధన్యవాదాలు

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జులై 30:**

విద్య,ఉద్యోగం,ఉపాధి,సంక్షేమ, రాజకీయ రంగాలలో వెనుక బాటు కు గురైన నాయకపోడ్ తెగను సామాజిక%శీ%గా,రాజకీయం గా ప్రాధాన్యత కల్పిస్తూ మా తెగ ను ప్రత్యేక తెగ గా గుర్తింపు జనాభా సర్వే ఆవశ్యకత గురించి తెలుపగ సీతక్క స్పందించి నాకు మీ తెగ ఎదుర్కుంటున్న సమస్యల పై పూర్తిగా అవగాహన ఉందితప్పకుండ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నట్లు ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ రాష్ట్ర కమిటీ ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేసింది.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి ఆదివాసీల ఆడబిడ్డ సీతక్క కు ఆ సంస్థ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు

ఈ సందర్భంగా వారు రెండు నినాదాలను తెర పైకి తెచ్చారు అవి జై ఆదివాసీ జై పోడ్ దెబ్బ గా ప్రెస్ నోట్ లో తెలియజేశారు

# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 30.**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బండి లక్ష్మీనర్సు కూతురు హారిక ఇటీవల మరణించడంతో బుధవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని హారిక చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. హారిక పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. చిన్న వయసులోనే హారిక చనిపోవడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మరియు సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన గోసు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో జరిగిన దశదినకర్మకు హాజరైన మల్లి బాబు యాదవ్ కుమారుడు గోపి యాదవ్ ను, కుటుంబమును పరామర్శించి లక్ష్మయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, బండి ఎల్లయ్య, ధనియా కుల హనుమంతరావు చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు బత్తుల ఉపేందర్ బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గుమ్మ సైదులు వెంకటకృష్ణ బట్టు గోపి, గోసి నాగయ్య, గోసి రమేష్ బంధుమిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం రంగసముద్రం జలాశయాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

**తొలి సమయం శ్రీరంగాపూర్ జులై 30**

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు సందర్శించారు. వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు సాగునీరు అందించే భీమా కెనాల్ కు నీటిని విడుదల చేయడం లేదని రైతులు మంత్రి జూపల్లికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి గారు ఇవాళ రంగసముద్రం బ్యా లెన్సింగ్ రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో పరిలిశీలించారు. నీటి విడుదలకు జాప్యం చేసిన సాగునీటి అధికారులపై మంత్రి జూపల్లి గారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లో నీళ్లు ఉన్నప్పటికి, సాగునీటి అవసరాలకు అనుగుణంగా నీటిని ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయాలని, రోజువారీగా ఎంత నీటిని విడుదల చేస్తున్నారో దాని లాగ్ బుక్ లో నమోదు చేయాలన్నారు.మంత్రి జూపల్లి వెంట ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ కేశవ రావు, డీఇలు కిరణ్ కుమార్, రాజ్ కుమార్, ఏఇఇ వినయ్ కుమార్,



ఏఇ అక్షయ్ కుమార్ ఉన్నారు.

# టీఎంజేప తొర్రూర్ డివిజన్ అధ్యక్షు గౌరవ సలహాదారులుగా గుండాల బిక్షం ఎన్నిక



**తొలి సమయం నర్సింహులపేట జూలై 30 :**

తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ గౌరవ సలహాదారులుగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ గుండాల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో బిక్షం ను డివిజన్ గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా గుండాల బిక్షం మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కుల కోసం,టీఎంజే అసోసియేషన్ బలోపేతం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్,బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాల్వంచలో అక్రమ మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలి

### సేవాలాల్ సేన డిమాండ్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ జూలై 30**

పాల్వంచ సేవాలాల్ సేన ఆధ్వర్యం లోఅక్రమ మద్యం వ్యాపారం, బెల్టు షాపుల పెరుగుదల, మద్యం సిండికేట్ కార్యకలాపాలు, వైన్ షాప్‌లలో నిబంధనల ఉల్లంఘనలు వంటి అనేక అంశాలపై ఫిర్యాదు చేసి, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన పాల్వంచ మండల ప్రెసిడెంట్. జరుపల. పరమేష్ నాయక్ మాట్లాడుతూపాల్వంచ పట్టణం మరియు మండల పరిధిలో ప్రభుత్వ అనుమతితో కేవలం 13 మద్యం షాపులు మాత్రమే ఉన్నాయి. కానీ అనధికారికంగా సుమారు 1000కు పైగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. వీటికి మద్యం సరఫరా చేయడానికి పాల్వంచలో అనధికారికంగా ఒక మద్యం సిండికేట్ కార్యాలయం పనిచేస్తోంది. ప్రభుత్వ షాపులకు వచ్చే మద్యంను ఈ సిండికేట్ సగ భాగంగా తమ వద్దకు తరలించి, బెల్టు షాపులకు అధిక ధరలకు సరఫరా చేస్తున్నారు." ప్రభుత్వం నుండి వచ్చే మద్యం లో కొన్ని మద్యం బ్రాండ్ లు వైన్ షాప్ లో పెట్టకుండా కేవలం బెల్టు షాప్ లకు సరఫరా చేస్తున్నారు అంతేకాకుండా , బెల్టు షాపుల్లో ఈ మద్యం కల్తీ చేయబడుతోందని, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని అన్నారు. అలాగే పాల్వంచలోని కొన్ని బార్ షాపులు పగలు-రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు, వైన్ షాప్‌లలో అనధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి అర్ధరాత్రి దాకా మద్యం అమ్మకాలు కొనసాగు తున్నట్లు ఆయన తెలిపారు. ఈ షాపుల్లో ప్రభుత్వ ధరలకు మించి మద్యం విక్రయాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. ఎవాలాల్ సేన డిమాండ్లు ఇవే: పాల్వంచలోని అనధికారిక మద్యం సిండికేట్ కార్యాలయాన్ని తక్షణమే మూసివేయాలి. కల్తీ మద్యం ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిం చాలి. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసే అక్రమ మద్యం సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అన్ని బెల్టు షాపులను మూసివేసే చర్యలు చేపట్టాలి. భద్రాద్రి జిల్లాలో అధిక గిరిజన జనాభా శాతం ఎక్కువ . వైన్ షాప్ లో గిరిజనులకు కేటాయించిన రెండు లక్షల డిపాజిట్ ను తగ్గించి లక్ష రూపాయలకే పరిమితి చేయాలి ఏజెన్సీ ప్రాంతంలో మా సాంప్రదా యమైనట ఎవంటి. సారాయిని గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం బంద్ చేశాయి. ఈ కల్తి మందు తాగి అనేక మంది గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారు లేనిపక్షంలో రేపు జరిగే సిండికేట్ టెండర్లను అడ్డుకుం టాం"అధికారులు వెంటనే స్పందిం చకపోతే, సేవాలాల్ సేన ప్రజలను సంఘటితం చేసి ప్రత్యక్ష ఉద్యమాన్ని చేస్తామని . సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు. జార్పుల .పరమేష్.నాయక్ డిమాండ్ చేశారు

# వికలాంగులకు ,వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ల పెంచాలి



**తొలి సమయం నర్సింహులపేట 30:**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు,, ఈరోజు మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండల కేంద్రంలో %ఎనూూ% మండల కమిటీ సమావేశం మండల ఇన్చార్జి జెర్రిపోతుల నారాయణ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎండి పాషా హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెన్షన్ దారులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి కూర్చుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేస్తున్నారని మంది పడ్డారు ,ఆగస్టు 13 న ఛలో హైదరాబాద్ లో జరగబోయే మహాగర్జన కు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,చేయూత ఫెన్షన్ దారులను ఏకం చేసి ఫెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మ, దేవసింగ్ ,నారాయణ, కమిలి ,సరోజ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

### ఆగస్టు 09న ప్రతీ ఆదివాసీ గూడెల్లో ఆకుపచ్చ జెండా ఎగరేద్దాం - ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 30**

ఆగస్టు 09న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నేప ధ్యంలో దమ్మపేట మండల పరిధిలో ప్రతీ ఆదివాసీ గ్రామం నుంచి ప్రతి ఇంటికి ఒకరు చొప్పున స్వచ్ఛందంగా మండల కేంద్రంలో చేరుకొని మన ఆదివాసీల ఐక్యతను చాటేలా భారీ ర్యాలీ నిర్వహిద్దం,గోండు బొబ్బిలి కొమరం భీమ్,ఆదివాసీ సాయుధ పోరాట యోధులు మన్యం పులి సోయం గంగులు విగ్రహాలకు పులమాలలు వేసి నివాళులు అర్పించి మన ఐక్యతను చాటడానికి ప్రతి ఒక్క ఆదివాసి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు,ఆగస్ట్9న భారీ ర్యాలీ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు ఒక ప్రకటన తెలియజేయడం జరిగింది, మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క ఆదివాసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో బండారి సూర్యనారాయణ, తంబళ్ల రవి,వాసం పోలయ్య,సున్నం శ్రీను,ప్రసాద్,కారం రత్నకుమారి ,కృష్ణవేణి,వాడే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూలై 30**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు .అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 30**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్ మరియు బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా, జూలై 31 (గురువారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు (పి ఐ ఒ లు) అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారుల తో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 1 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరు కావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు మరియు ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, రెవిన్యూ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 30:**
బుధవారం జిల్లా ల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అని నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు ,క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి సబ్ సెంటర్ ల వారిగా సిబ్బంది షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలన్నారు ,ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను మందుల స్టోర్ గదిని, పరిసరాలను పరిశీలించి చికిత్స పొందుతున్న సిబ్బందితో అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలో అందించాలని సూచించారు, విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా సమర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు,వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో భోజనం సిద్ధం చేసి పిల్లలకు అందించాలని సూచించారు,అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు,ప్రజలకు సర్టిఫికెట్లు ఇతర సేవలకు సంబంధించి సత్వరంగా వేగంగా సేవలు అందించాలని,తాసిల్దార్ కృష్ణవేణికి సూచించారు,

# అశ్వారావుపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జూలై 30**
ఎమ్మెల్యే జారె ఆదినారాయ అశ్వారావుపేట మండలంలో విస్తృత పర్యటన చేశారు ముందుగా మామిళ్ళ వారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో నెలకొల్పబడిన పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులను అభినందించారు స్థానిక,గ్రామస్తులను విద్యావంతులను ఉద్యోగులను ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో భాగస్వామ్యమై వారి వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసే కార్యక్రమాలకు చేయూతని వ్వాలన్నారు అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ , డిడి మణమ్మ, ఎంపీడీవో అప్పారావు, ఎంఈఓ ప్రసాద్ రావు, ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పట్టాలను లబ్ధిదారులకు అందించారు శ్రీ శ్రీ కళ్యాణ మండపం నందు కలకోటి వారి నిత్యయ తాంబూలాల వేడుకకు హాజరై నూతన దంపతులను, ఆశీర్వదించారు పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరి బాబు భౌతిక కాయాన్ని సందర్శించి ఘననివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు ,జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్ర రావు, సూరనేని ఫణి, వేల్పుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**తొలి సమయం వనపర్తి జిల్లా జూలై 30**
పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామానికి చెందిన పద్మమ్మ భర్త కురుమూర్తి రాములు కి చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం భూమిపూజ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని మంజూరైన ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలకు వచ్చి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేస్తారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తెలిపారుకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి MLA జారే

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జులై 30**
ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. మంగళవారం ఐదు మండలాల్లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నుంచి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను హైదరాబాద్ సెక్రెటరీయట్ లో స్వయంగా ఎమ్మెల్యే అందజేశారు. అలాగే డ్రైనేజీలు, వీధిలైట్లు బాగు చేపించాలని, ఖాళీగా ఉన్న స్థలాల్లో చెట్లు పెరిగి విషపురుగులను ఆవాసంగా ఏర్పడుతున్నాయని వాటిని తొలగించాలని ఎమ్మెల్యే కోరారు.

# గ్రంధాలయంలో వైఫై సేవలు

## చైర్మన్ పసుపులేటి వీరబాబు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 30**
భద్రాద్రి కొత్తగూడెం స్థానిక నూతన గ్రంథాలయంలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు, పాఠకుల కోసం ఈ వైఫై సేవలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు బుధవారం సమకూర్చారు. వైఫై సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠకులు చైర్మన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గ్రంథాలయం పై ఆధారపడి చదువుకునే వారి కోసం అప్పటికప్పుడే వైఫై సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సమస్యను చెప్పగానే సహృదయంతో అర్థం చేసుకొని వైఫై సౌకర్యాన్ని కల్పించిన చైర్మన్ వీరబాబుకు గ్రంథ పాలకురాలు జి మణిమృదుల విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జూలై 30**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

**ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ- పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని**

**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**తొలి సమయం వనపర్తి జులై 30**
బిలివనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలలకు సంబంధించి బుధవారం 22968 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లిఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 3489 మంది లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అదేవిధంగా పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారుఅదేవిధంగా వనపర్తి మండలం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని ఎంబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారునేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారుగ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారుప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారుఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తి లో కొనసాగుతున్నాయన్నారుదాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారువనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారుకాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్థకం అయిపోదని ఎమ్మెల్యే దూషించారుకాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై అనునిత్యం విమర్శలు చేసే %ఖు=% కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారువనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారునేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఘన్పూర్ సింగిల్బండ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, క్యామరాజు, వెంకట్రావు, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, రమేష్, పెద్దమందడి మండలానికి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల పట్టణ నాయకులు మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మైనార్టీ నాయకులు రహీం, వనపర్తి మండల అధ్యక్షులురవి కిరణ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్లు సమన్వయకర్త లక్కాకుల సతీష్ఆయా మండలాల తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దనాగారం-వస్త్రం తండా రహదారి అస్తవ్యస్తం

## తక్షణమే బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ : బీఎస్పీ

**తొలి సమయం దంతాలపల్లి జూలై 30 2025:**
మహబూబాబాద్ జిల్లా, నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం నుండి వస్త్రం తండా వెళ్లే రహదారి గత పది సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా ఉందని, దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గత పదేళ్లుగా టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచీ ఈ రోడ్డు దుస్థితి ఇలాగే కొనసాగుతోందని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ రోడ్డుపై తక్షణమే బీటీ రోడ్డు వేయాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచందర్ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి సారించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. లేనిపక్షంలో, డోర్నకల్ అసెంబ్లీ బీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించింది .అంతేకాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి బీఎస్పీ సిద్ధంగా ఉందని ప్రకటించింది. డోర్నకల్ నియోజకవర్గంలోని 267 పోలింగ్ బూత్‌లలో ఇందుకోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి, సిద్ధంగా ఉన్నామని బీఎస్పీ నాయకులు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ నిరసనను ఓటు రూపంలో చూపిస్తామని బీఎస్పీ వెల్లడించింది.




# టి-హబ్‌లోకి కోమ్ము బాబుకు ఎఐ గ్రాడ్యుయేషన్ పట్టా ప్రధానం



**తొలి సమయం వనపర్తి జులై 30**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన పౌండర్ కివే ఆటో మెషన్స్ బిజినెస్ కొమ్ము బాబు,ప్రఖ్యాత ఎ ఐ నిపుణుడు నిఖిల్ గుండా ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ఎ ఐ బూటు క్యాంప్ 2.0ను విజయవంతంగా పూర్తి చేశారు. జూలై 26,2025న హైదరాబాదులోని టి -హబ్ వేదికగా జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కొమ్ము బాబుకు ఎ ఐ గ్రాడుయేషన్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము బాబు మాట్లాడుతూ...తెలుగు ఎ ఐ బూట్ క్యాంపు 2.0లో నేర్పిన ఎ ఐ టూల్స్ ను ఆచారాత్మకంగా ఉపయోగించడం ద్వారా నా సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా మెరుగయ్యాయి. ఈ శిక్షణ నా వ్యాపార కార్య కాలపాలలో సృజనాత్మకతను మరింత పెంపొందించడంలో మరియు ఆధునికత సాంకేతికతను ఉపయోగించుకోవడంలో ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను. ఈ అవకాశం కల్పించిన డిజి ప్రేన్యూర్ టీమ్ కు,నిఖీల్ గూండా గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని కొమ్ము బాబు తెలిపారు. నా అనుభవం 8 సంవత్సరాలు, నన్ను సంప్రదించాలనుకున్నవారు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ .కె ఇ వై వి ఎ వై.సి ఓ.ఎం. అని నా ఫోన్ నెంబర్ 8501003650 అని వారు తెలిపారు. పట్టా పొదినందుకు బంధు మిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు తదితరులు ప్రశంసలు కురిపించారు.

## కృత్రిమ కాలు అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 30**
కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కొత్తగూడెంకు చెందిన ట్రాన్ జెండర్ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకురావడంతో 5లక్షల 50 వేల రూపాయల విలువైన జర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలును వారికి విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**తొలి సమయం దంతాలపల్లి జూలై 30 2025:**
ఈరోజు దంతాలపల్లి మండలం కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలని సందర్శించి విద్యార్థులకు అందించే భోజనం పట్టికను పోషకాహారాలను ఏ విధంగా విద్యార్థులకు అందిస్తున్నారని పరిశీలన చేసినారు ,భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ లి ఈ కార్యక్రమంలో పాల్గొన్న %ూవీజ% వైస్ చైర్మన్ తొర్రూర్ దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్.మరియు మండలంలోని జిల్లా నాయకులు. మండలనాయకులు. యువజన నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు.%దీూా% లు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**తొలి సమయం దంతాలపల్లి జూలై 30 2025:**
ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వ నుండి ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలో జమ కావడం జరిగింది, ఈ సందర్భంగా వారి ఇంటి నిర్మాణలను పరిశీలించిన డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు %�డ%ప్రభుత్వ విప్ %�డ% డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ గారు మరియు మండలంలోని జిల్లా నాయకులు మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు. %దీూా% లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి దర్శనం చేసుకున్న ఏఎస్ ఎస్ జనరల్ సెక్రెటరీ



**తొలి సమయం పెబ్బేరు జులై 30**
ఏ ఎస్ ఎస్ సి జనరల్ సెక్రెటరీ కిరణ్ మాగు బసవ శ్రీరంగాపురం రంగనాయక స్వామి దేవాలయం ఆ దేవుని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల్ సీనియర్ నాయకులు రాంపురం సహదేవ్ తిప్పాయపల్లె ఎల్ల స్వామి నాయుడు శ్రీరంగాపూర్ నాయకులు పట్టణ అధ్యక్షులు గోవిందు మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి రాముడు రాంచందర్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు